# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 364 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.09.05.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్ధప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## భారత సైన్యానికి సంఘీభావంగా రేపు సాయంత్రం 6 గంటలకు కాంగ్రెస్ నేతల ర్యాలీ



హైదరాబాద్ న్యూస్ మే 8

హాజరు కానున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ.

## ఆపరేషన్ సిందూర్ ప్రెస్‌మీట్‌లో ఉన్న ఈ ఇద్దరు మహిళలు వాళ్ల ట్రాక్ రికార్డ్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

పాకిస్తాన్ , పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసింది. ఉగ్రవాదులు, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చేవారిని, ఆ కేంద్రాలను టార్గెట్ చేసింది. ఈ దాడుల్లో సుమారు 100 మంది వరకు చనిపోయి ఉంటారని భారత్ అంచనా వేస్తోంది. కానీ పాకిస్తాన్ మాత్రం కేవలం ఎనిమిది మంది మాత్రమే చనిపోయినట్టు తెలిపింది. అయితే, 'ఆపరేషన్ సిందూర్'కి సంబంధించి కేంద్రం ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ దాడి ఎందుకు జరిగింది? ఎలా జరిగింది? అక్కడే ఎందుకు జరిగిందనే అంశాలకు సంబంధించి విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ మాట్లాడారు. ఇదే ప్రెస్ మీట్ కి ఇద్దరు మహిళలు ఒకరు ఆర్మీ, ఒకరు ఎయిర్ ఫోర్స్ యూనిఫాంలో అటెండ్ అయ్యారు. వారిద్దరూ ఎవరనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. వారిలో ఒకరు కల్నల్ సోఫియా ఖురేషి, ఇంకొకరు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.

కల్నల్ సోఫియా ఖురేషి గురించి..

కల్నల్ సోఫియా కురేషిది గుజరాత్. ఆమె తాత భారత సైన్యంలో సేవలందించారు, తండ్రి కూడా కొన్ని సంవత్సరాల పాటు సైన్యంలో పనిచేశారు. ఈ నేపథ్యంలో.. సోఫియాకు చిన్న వయస్సు నుండే సైన్యం అంటే అనుబంధం ఏర్పడింది. 1999లో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ ద్వారా సైన్యంలోకి అడుగుపెట్టారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా తీవ్రవాద వ్యతిరేక ప్రాంతాలలో సిగ్నల్ రెజిమెంట్‌లలో సేవలు అందించారు. సోఫియా ఖురేషి సాధారణ అధికారి కాదు. ఆమె భారత సైన్యంలో సిగ్నల్స్ కార్ప్స్‌లో కల్నల్ ర్యాంక్ లో ఉన్నారు. 2016 మార్చిలో, ఆమె "ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18cలో సైన్య బృందాన్ని నడిపిన మొదటి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ విన్యాసం, భారతదేశం ఆతిథ్యం ఇచ్చిన అతిపెద్ద విదేశీ సైనిక విన్యాసంగా పరిగణించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఆసియాన్ సభ్య దేశాలతో పాటు భారతదేశం, జపాన్, చైనా, రష్యా, యునైటెడ్



స్టేట్స్, కొరియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలు పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో 18 బృందాలు పాల్గొన్నాయి, వీటిలో సోఫియా ఖురేషి ఒక్కరే మహిళా అధికారిగా బృందాన్ని నడిపారు.

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ గురించి..

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఎయిర్ ఫోర్స్ లో పనిచేస్తున్నారు. యుద్ధ హెలికాప్టర్లు నడపడంలో ఎక్స్ పర్ట్. 2500 గంటలకు పైగా యుద్ధ విమానం నడిపిన అనుభవం ఉంది. ఎత్తయిన పర్వతాలు, అలాగే సముద్ర తీరాలు లాంటి భిన్న వాతావరణాల్లో కూడా ఆమె సమర్థంగా యుద్ధ హెలికాప్టర్లను నడపగలరు. చాలా రెస్క్యూ మిషన్స్ కు ఆమె నేతృత్వం వహించారు. కశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్ లో అత్యవసర పరిస్థితులు, వరదలు వంటివి వచ్చినప్పుడు ఆమె సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఆరో తరగతి నుంచి తనకు పైలెట్ అవ్వాలని ఆశ ఉండేదని ఒక సందర్భంలో వ్యోమికా చెప్పారు. అది వయసుతో పాటు పెరుగుతూ వచ్చింది. ఇంజినీరింగ్ చదివేటప్పుడే పైలెట్ అవ్వడానికి కావాల్సిన ప్రిపరేషన్ అంతా చేసుకున్నారు. ఇంజినీరింగ్ అయ్యాక సైన్యంలో చేరారు. యుద్ధ హెలికాప్టర్ నడపడం అంటే సామాన్యమైన విషయం కాదు. కొన్ని కొన్ని సార్లు సెకన్లలో నిర్ణయాలు తీసుకోవాలి. ప్రకృతి నుంచి పొంచి ఉండే ప్రమాదాలను దాటుకుంటూ వెళ్లాలి. అయినా కూడా తను ఎక్కడా వెరవకుండా సేవలు అందిస్తున్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 8

పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానంగా జరిగిన ఆపరేషన్ సిందూర్ మన దేశ శక్తి సామర్థ్యాలను, మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిందని... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు భారత సైన్యానికి మద్దతుగా దేశం మొత్తం అండగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు గారు తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులను కాపాడుకుంటాం భట్టి

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

టీజీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినట్లే ప్రభుత్వ ఉద్యోగులను కాపాడుకుంటామని డి వై సి ఎం. భట్టి అన్నారు. 'కేసీఆర్ రూ. 7లక్షల కోట్ల అప్పు చేసినా ఒకటో తేదీన జీతాలివ్వలేదు. ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో మేం ముందుంటాం. నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాజీవ్ యువ వికాసంలో భాగంగా రూ. 9వేల కోట్లతో నిరుద్యోగులను ఆదుకుంటున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని సీఎంఅభ్యర్థించారు' అని వ్యాఖ్యానించారు.



## ఆపరేషన్ సిందూర్ ఆగదు, 100 మంది ఉగ్రవాదులు హతం- అఖిలపక్ష భేటీలో రాజ్ నాథ్ సింగ్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

ఆపరేషన్ సిందూర్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసారు. అంతేకాకుండా, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ పేరిట గట్టిగా బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఆ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్?లోని లైబరీ భవనంలో జరిగిన అఖిలపక్ష భేటీకి పలువురు నేతలు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్?పై రక్షణ మంత్రి రాజ్?నాథ్ రాజకీయ పార్టీలకు వివరించారు. అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. కేంద్రం తరపున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు.



విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఆయనే ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు.

## సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 8

సమీక్షకు హాజరైన సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు. టూరిజం, ఎండోమెంట్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ హెల్త్, ఆర్ అండ్ బీతో పాటు పలు శాఖల అధికారులు హాజరు ఆన్‌లైన్ విధానంలో రివ్యూకు హాజరైన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ పోర్స్, సీఐఎస్ఎఫ్ అధికారులు ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చ మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై.. ప్రజలకు అవగాహన కల్పించడంపై చర్చ. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై సమీక్ష.

## ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు,



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 8

సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు గారు సమీక్ష నిర్వహించారు. సీఎస్ విజయానంద్ గారు, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా గారు, వివిధ శాఖల అధికారులు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, టూరిజం, ఎండోమెంట్, డిజాస్టర్ మేనేజ్మెంట్, హెల్త్, ఆర్ అండ్ బితో పాటు పలు శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## దేశసార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదుసీఎం రేవంత్ రెడ్డి

## ఆపరేషన్ సిందూర్ సంఘీబావ ర్యాలీ

హైదరాబాద్, నివాస్ న్యూస్ 08

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి




ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళు లర్పించారు.

# ప్రారంభమైంది రక్తసింధూరం ఉగ్ర దేశం ఊపిరి ఆగేలా జరగాలి రాక్షస సంహారం



నివాస్ న్యూస్ ప్రతినిధి వాకిటి మధు.

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.ఓ భారతమాత నువ్వు మోస్తున్న 140 కోట్ల భారత ప్రజల అభిమానపు కుంకుమ క్షేత్రం ఈ దివ్యభారతావని నీకోసం నిన్ను కాపాడడం కోసం 140 కోట్ల భారత ప్రజల మైన మేము మిమ్మల్ని కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నాము ఈ దేశంలో పుట్టినందుకు సగర్వంగా నా భరతమాతకు సెల్యూట్ అగ్రరాజ్యంలో ఆధిపత్యం కోసం తహతలాడుతున్న దేశాలను సైతం నిత్యం ఏదో ఒక కక్షతో దేశాల సరిహద్దుల్లో అల్లరి ముకల చేతిలో నిత్యం నిప్పు రవ్వల దాడుల్లో చితిలమైపోతున్న అమాయక ప్రాణాలు ఎన్నో రాక్షసమహారాన్ని అంతమొందించడానికి అనునిత్యం కృషి చేస్తున్న భారత ప్రభుత్వానికి వందనం మన దేశంలో పుట్టి మన దేశంలో పెరిగి పరాయి దేశాలకు వత్తాసు పలుకుతున్న చిల్లర చూతెగాళ్లను ఇంకా చూసేది ఏమీ లేదు ఎవడో అడ్డు తిరిగినా ఎదిరించడానికి సిద్ధమై ముందుకు సాగడమే సింధూర్ విజయం జైహింద్ జై భారత్ ఇట్లు ఉద్యమకారుడు రామలింగం.

# మే 20న జాతీయ కార్మిక సమ్మెపై ఎంపీడీవోకు నోటీసులు అందజేత.




నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం.మే 20న జాతీయ సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందజేసిన యూనియన్ నేతలు. మే 20న దేశవ్యాప్తంగా జాతీయ సమ్మెలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కార్మికులందరు పాల్గొనబోతున్నామని మాగనూరు మండల ఎంపీడీవో రహముద్దీన్ కి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వుంజనూర్ ఆంజనేయులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్ మండల కార్యదర్శి నాగేష్ సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శతాబ్ది కాలంగా కార్మిక వర్గం పోరాడి అనేక త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి రద్దుచేసి ,కొన్ని రద్దు చేసి యజమానులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లు తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా మే 20 సమ్మె జరగబోతున్నదని తెలిపారు. కార్మిక కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుందని, కార్మికుల సమిష్టి బేరసాల శక్తిని నిర్వీర్యము చేయబడుతుందని, ఉద్యోగ అభద్రత, ఉపాధి తదితర సమస్యలు తీవ్రతరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని పరిస్థితులను అన్నిటినీ సమీక్ష చేసి కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 20న దేశ వ్యాప్తంగ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. మండల కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనలో గ్రామ పంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ హరీఫ్ బోర్ మెకానిక్ లింగప్ప పాల్గొనడం జరిగింది

# బొకేలు వద్దు మొక్కలే ముద్దు



నివాస్ న్యూస్ కొత్తగూడెం

బొకేలు వద్దు మొక్కలే ముద్దు" అనే నినాదంతో మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుతూ విరివిగా మొక్కలు నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డు గ్రహీత బాలు నాయక్ బుధవారం నాడు అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా కోటేశ్వర రావు(కోటి రావు) గారికి ఎస్.ఎస్.స్సి బోర్డు హైదరాబాద్ నందు తన మిత్రులు పి డి బుగ్గ వెంకటేశ్వర్లు ద్వారా అందజేసారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు పెళ్ళి రోజు శుభకార్యాల్లో ఓ మొక్కను నాటాలని యునైటెడ్ పేరెంట్స్ అసోసియేషన్ పర్యావరణ పరిరక్షణ విభాగం చైర్మన్ బాలు నాయక్ అన్నారు.

# మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి

నివాస్ న్యూస్ ప్రతినిధి ములుగు : వాజేడులో మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మృతి చెందారు. తెలంగాణలోని ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్ చేస్తుండగా మందుపాతర పేలినట్లు తెలిసింది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులు మృతిచెందగా పలువురికి గాయాలు అయినట్లు సమాచారం. బుధవారం తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో భద్రతా బలగాలు 22 మంది మావోయిస్టులను కాల్చి చంపాయి. ఈ క్రమంలో గురువారం రోజువారీ కూంబింగ్ కోసం వెళ్లిన సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో ముగ్గురు పోలీసులు మృతి చెందినట్లు సమాచారం.

# శెనగ కళ్యాణ్ ను అభినందించిన ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ ప్రకృతి హరిత దీక్షా భావి తరాలకు రక్ష అంటూ ప్రతిరోజు మొక్కలు నాటుతున్న శెనగ కళ్యాణ్ భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసారు.ఈ సందర్భంగా ప్రతి రోజు మొక్కలు నాటుతున్న శెనగ కళ్యాణ్ ను ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ అభినందించారు.యువత పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు రావాలని అన్నారు. ప్రకృతి ప్రేమికులు మొక్కల రాజశేఖర్,యం.బాలు నాయక్ సలహా సూచనలు సహకారాలతో మొక్కలు నాటుతున్నట్లు కళ్యాణ్ అన్నారు.

# తిరుమలలో టిటిడి బోర్డు సమావేశం




తిరుమల నివాస్ న్యూస్ మే 8

ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇది వరకే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోవడమైనది. ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏ లో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయింపునకు టిటిడి బోర్డు ఆమోదం తెల్పడమైనది. అదేవిధంగా తిరుపతి రూరల్ లోని సర్వే నెం.604లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్ లోని సర్వే నెంబర్ 588-ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని టిటిడి బోర్డు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

# మంత్రాలయంలో తప్పిన పెను ప్రమాదం కూలిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 8

జనం ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రమాదం.. 40 వేల లీటర్ల సామర్థ్యం తో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్.. ఘటనపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ట్యాంక్ నాణ్యత ప్రమాణాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం..

# గ్యాస్ సిలిండర్ పేలుడు.. 8 మంది దుర్మరణం

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : బంగారం దుకాణంలో గ్యాస్ సిలిండర్ పేలి ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్ జిల్లా లోని మదాన్ మార్కెట్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిలిండర్ పేలుడు ధాటికి ఆ దుకాణం ఉన్న భవనం ధ్వంసమైంది. బంగారం దుకణాంలోని గ్యాస్ స్టవ్‌పై పాత బంగారం, వెండిని కరిగించేందుకు మరగబెడుతుండగా ఒక్కసారిగా సిలిండర్ పేలిపోయిందని పోలీసులు తెలిపారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఘటనా ప్రాంతానికి వెళ్లి మృతదేహాలను పోస్టు మార్టానికి పంపించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

# అజ్మీర ప్రమీల శ్రీరామ్ నాయక్, మరియు వాంకుడోత్ పార్వతి బాయి వీరన్న నాయక్, నునావత్ వసంత వెంకట్, దంపతులకు పెల్లిరోజు శుభాకాంక్షలు..



హనుమకొండ జిల్లా మే 8 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లాలో ఈ రోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న అజ్మీర ప్రమీల శ్రీరాం నాయక్ ,దంపతులకు వాంకుడోత్ పార్వతి బాయి వీరన్న నాయక్ ,నునావత్ వసంత వెంకట్, దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు ,మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర శారద సీతారాం నాయక్ ,వారి కుమారులు రాజేష్ ,రాకేష్ ,బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ,వివన్ నాయక్,జాటోత్ కిషన్ నాయక్, బానోత్ వెంకట్ నాయక్, లావుడియా రాజు నాయక్ ,భూక్య శ్రవణ్ కుమార్ ,రమేష్ నాయక్ ,రవి నాయక్ ,అమ్రూ నాయక్ ,మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్ ,మాజీ జెడ్పిటిసి సత్యవతి బిక్షపతి, బిల్డర్ రవీందర్ నాయక్, కిషోర్ ,జవహర్ లాల్,నంద నాయక్ ,శ్యామల్ నాయక్ ,పెద్దన కుమార్ ,అర్పిత నాయక్ ,రమాదేవి ,సునీత, గులాబ్ సింగ్, రవి నాథ్ ,కార్పొరేటర్ రవి నాయక్, సాంబయ్య నాయక్, హేమానాయక్ ,గంగు నాయక్ ,సిద్దు, వెంకట్ ,సునీల్, మోహన్ ,సుమన్ ,వినోద్ నాయక్, భాస్కర్ ,రామ చంద్రు నాయక్, జవహర్లాల్ ,రాజు నాయక్,ధరమ్ సింగ్ ,రామ్ లాల్ నాయక్ ,దాసు నాయక్ ,చందు నాయక్ ,నునావత్ మానస రవి ,మాధవి ,మురళి, బోడ రాజేందర్,బిల్డర్ రాజు నాయక్, మొదలైనవారు పాల్గొని అజ్మీర ప్రమీల శ్రీరాం నాయక్ ,దంపతులను,వాంకుడోత్ పార్వతి బాయి వీరన్న నాయక్, దంపతులను నునావత్ వసంతవెంకట్,దంపతులను,శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు జర్నలిస్టులు.....

# శ్రీసిటీలో ఎల్ జి భారీ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ

**- ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు**

**- పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ : మంత్రి లోకేష్**




నివాస్ న్యూస్ ప్రతినిధి

సత్యవేడు ఉద్యోగాలు, ఆవిష్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ - కమ్యూనికేషన్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. దక్షిణ కొరియాకు చెందిన అంతర్జాతీయస్థాయి ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు గురువారం ఉదయం లోకేష్ భూమిపూజ చేశారు. మంత్రికి శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... మేము ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఎల్ జి మరియు దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన -సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. ఎల్ జి, దాని అనుబంధ కంపెనీల ద్వారా భవిష్యత్తులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10 వేల ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్ జి సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్ అని ఆయన పేర్కొన్నారు.

# జంగంరెడ్డిపల్లి ఎత్తిపోతల భూ సర్వే తో రైతుల హర్షం.



నివాస్ న్యూస్ ప్రతినిధి వాకిటి మధు నారాయణపేట జిల్లా ఎన్నికల హామీలు నెరవేర్చుతున్న ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి 150 కోట్ల రూపాయలతో జంగంరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం గత శాసనసభ ఎన్నికల సమయంలో నర్వ మండలంలోని రైతుల చిరకాల స్వప్నమైన జంగంరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకానికి మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నేతృత్వంలో నెరవేరబోతున్న నర్వ మండల రైతుల సాగునీటి కష్టాలు. జంగంరెడ్డిపల్లి, పాతర్ చేడ్,ఉందెకోడ్,బుడ్డగానితాండ, గాజులయ్య తాండ, కన్మనూర్,ఇతర గ్రామాల రైతులకు ఈ లిఫ్ట్ ద్వారా సాగునీరు అందివ్వడానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషితో, మఖ్తల్ మండలంలోని భూతప్పూర్ రిజర్వాయర్ నుంచి, నర్వ మండలంలోని జంగంరెడ్డిపల్లి వరకు భూ సర్వే పనులు ప్రారంభమయ్యాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి పది సంవత్సరాలు కాలయాపన చేసి పట్టించుకోవడం మరిచిపోయారు.కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో రైతు లేనిదే రాజ్యం లేదు అనే నినాదంతో రైతుల పంట పొలాలు సస్యశ్యామలం చేసే లక్ష్యంతో ఈ జంగంరెడ్డిపల్లి లిఫ్ట్ సర్వే పనులను వాకిటి శ్రీహరిగారు ప్రారంభింపజేశారు. ఈ లిఫ్ట్ అందుబాటులోకి వస్తే దాదాపు మండలంలోని 7000 నుంచి 10000 ఎకరాలకు సాగునీరు అందుతుంది.లిఫ్ట్ పనులు ప్రారంభించినందుకు మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి నర్వ మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు,ప్రజలు హర్షం వ్యక్తం చేసి,ధన్యవాదములు తెలిపారు

# భారత్ లోని 15 నగరాల్లో దాడులకు పాకిస్థాన్ యత్నం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ ఘటనపై భారత్ ప్రతీకారం తీసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది చనిపోయారు. చనిపోయినవారిలో కరుడుగట్టిన ఉగ్రవాదులు ఉన్నారు. భారత్ ఉగ్రస్థావరాలపై దాడులు చేయడంతో పాకిస్థాన్ రెచ్చిపోతుంది. భారత్ పై ఎప్పుడు ఎలా దాడి చేయాలా అని ప్లాన్ చేస్తుంది. బుధవారం రాత్రి ఏకంగా 15 నగరాల్లోని ఆర్మీ స్థావరాలపై దాడులు చేయాలని ప్రయత్నించింది. చైనాకు చెందిన బీవీఆర్ మిసైల్స్‌తో పాక్ దాడి చేసేందుకు ప్రయత్నించగా భారత్ ఎస్400 ఎయిర్ డిఫెన్స్‌తో దానిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. బటిండా, జమ్మూశ్రీనగర్, అమృత్ సర్, పఠాన్ కోట్, లుథియానా, జలంధర్, భుజ్, అవంతిపుర, చండీగఢ్, ఫలోడితో పాటూ పలు నగరాలపై దాడులకు పాల్పడింది. భారత సైన్యం అడ్డుకోవడంతో ఎలాంటి నష్టం జరగలేదు. మరోవైపు సరిహద్దుల్లో కూడా పాక్ నిరంతరం కాల్పులు జరుపుతూనే ఉంది. వాటిని భారత సైన్యం తిప్పికొడుతోంది.

# సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా కుక్కల్లా మొరగద్దు
# చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు 'ఆపరేషన్ సిందూర్' కొనసాగాలి

పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారత్ దీటైన జవాబు చెప్పింది
ఉగ్రవాదంపై పోరాటంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి యావత్ జాతి మద్దతిస్తుంది
క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలి
సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెట్టవద్దు
భారత సైన్యాన్ని కించపరచినా... దేశ సమగ్రతకు విఘాతం కలిగేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు
కాంగ్రెస్ లో కొందరు నాయకులు తమ వైఖరిని మార్చుకుంటే మంచిది
హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 8**

భారతదేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి, పహల్గాంలో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రవాద దాడిని ప్రతి ఒక్కరం చూసాము. ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురు చూసింది. చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆపరేషన్ సిందూర్ ఆగకూడదు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. ఉగ్రవాదంపై పోరాటంలో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి, ఐక్యతను ప్రదర్శించాలన్నారు. దేశంపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు తీవ్రంగా పరిగణించాలని, భారత సైన్యం చర్యలకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన నివాస%శీ% వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ కు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు. పాక్ సైనిక కేంద్రాల జోలికి పోకుండా, సాధారణ పౌరులకు ఇబ్బందులు కలుగకుండా ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం మందుకు సాగడం అభినందనీయం. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజలంతా కట్టబడి ఉండాలి. భారతదేశ ఐక్యతను చాటాలి.

ఉగ్ర దాడులపై బదులివ్వాలని ప్రతీ ఒక్క భారతీయుడు కోరుకున్నాడు

ఏప్రిల్ 22వ తేదీన పెహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరిట మారణహోమం సృష్టించారు. 26 మంది పర్యటకులను దారుణంగా చంపేశారు. ఈ ఘటనతో దేశం మొత్తం శోకంలో మునిగిపోయింది. హిందువా? ముస్లిమా? అని అడిగి పర్యాటకులను చంపిన విధానం దారుణం. కలిమా చదవమని హిందువా, ముస్లిమా అని గుర్తించి మరీ చంపారు. ఇలాంటి ఘాతుకానికి దేశం సరైన రీతిలో బదులివ్వాలని ప్రతి ఒక్క భారతీయుడు కోరుకున్నాడు. గత రాత్రి భారత సైన్యం 9 ప్రధాన ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరపడంతో మనం ఆపరేషన్ సిందూర్ ను మొదలుపెట్టాం. 15 నుంచి 200 కిలోమీటర్ల లోపలి వరకు భారత సైన్యం వెళ్లి, ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలపై దాడులు చేసి ధ్వంసం చేయడం ఉగ్రవాదులకు భారత్ ఇచ్చిన జవాబు హర్షణీయం.

ప్రతిసారి సహనం.. సహనం అంటూనే ఉన్నాం

కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రమూకలు కశ్మీరీ పండిట్స్ ని చంపేశారు. అంత్యక్రియలు చేయడానికి శ్మశానానికి తీసుకువెళ్లిన వారిని కూడా చంపేశారు. హిందువుల మీద దాడి అనాదిగా జరుగుతూనే ఉంది. సరైన సమయంలో సరైన చర్య మోదీ తీసుకున్నారు. మన ఆర్మీ చేపడుతున్న చర్యలకు మద్దతు ఇస్తున్నాం. మేమంతా మీతో ఉన్నాం. ప్రత్యేకించి యుద్ధం సమయంలో పాకిస్థాన్ కి గట్టి పాఠం నేర్పాల్సి ఉంది. గతంలో లుంబినీ పార్క్, గోకుల్ చాట్ తదితర ప్రాంతాల్లో దాడులు జరిగాయి. ఏ ఘటన జరిగినా, ఎలాంటి ఉపద్రవం ఎదురైనా- సహనం, శాంతి అంటూనే ఇంతవరకు తెచ్చుకున్నాం. ఇప్పుడు గట్టిగా గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతానికి ఆపరేషన్ సిందూర్ తిరిగి వీరత్వాన్ని నింపింది.

సెలబ్రిటీలు సైతం బాధ్యతగా వ్యవహరించాలి

మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణగదొక్కేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. మిలటరీ దళాలు యుద్ధం చేస్తున్నప్పుడు ఎవరూ, ఎక్కడా



జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఆ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా పోస్టులు పెట్టవద్దు. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా కుక్కలా మొరగవద్దు. క్లిష్ట సమయంలో మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి. త్రివిధ దళాల పోరాటాన్ని కించపరచేలా, దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా ఎవరు కామెంట్స్ చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ డీజీపీకి సూచించాను" అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "దేశాన్ని సెలబ్రిటీలు నడిపించడం లేదు. వారే దేశం మొత్తం గొంతుక కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారు కూడా ఈ తరుణంగా బాధ్యతగా దేశ సమగ్రత కాపాడేలా మాట్లాడాలి.

పాకిస్థాన్ మీదా ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లిపోవాలి అనే మాట విషయంలో – పాకిస్థాన్ కి అనుకూలంగా మాట్లాడే కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు అని మాత్రమే చెప్పాను. నేను చేసిన వ్యాఖ్యలకు జవాబుదారీతనంగా ఉంటాను. క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి అండగా నిలబడాలి. పాకిస్థాన్ కు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే నేను చెప్పాను. వారు తమ వైఖరి మార్చుకుంటే మంచిదే కదా.. ఇది దేశం మొత్తం చేస్తున్న యుద్ధం. ఇలాంటి సమయంలో పాకిస్థాన్ కి మద్దతుగా మాట్లాడడం తప్పు అని మాత్రమే చెప్పాను.

ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ వరకూ వచ్చాయని గుర్తుంచుకోవాలి

ఎవరి పని వారు శ్రద్ధగా, నిబద్ధతతో జాతి ప్రయోజనాల కోసం చేసుకోవాలి. దేశాన్ని ప్రేమించాలి. ఉద్రిక్తత్త పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో సహా అన్ని రాష్ట్రాలూ కేంద్రానికి మద్దతుగా నిలబడతాయి. ఈ రోజు మాక్ డ్రిల్ దేశవ్యాప్తంగా జరుగుతోంది. ఎవరికి వారు బాధ్యతతో మాట్లాడాలి. సోషల్ మీడియాలో సైతం జాగ్రత్తగా ప్రవర్తించాలి. ఏ మాత్రం ఇష్టానుసారం మాట్లాడినా చట్ట ప్రకారం చర్యలుంటాయి. కేవలం ఇది సరిహద్దుల్లో జరుగుతున్న వ్యవహారం కాదు. ఆంధ్రప్రదేశ్ కు కూడా 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రమాదం ఎటు వైపు నుంచి అయినా మన మీదకు వచ్చే అవకాశం ఉంది. గతంలో ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ తీరం వరకు వచ్చాయంటే దాని అర్థం... మనకు ప్రమాదం అన్ని వైపుల నుంచి పొంచి ఉంది. కాబట్టి ప్రజలంతా నిరంతరం అప్రమత్తంగా ఉండటం ప్రధానం. అందులోనూ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరింత జాగ్రత్త అవసరం" అన్నారు.

# రోడ్డుపై అక్రమ నిర్మాణం

అవస్థలు పడుతున్న కాలనీవాసులు
పట్టించుకోని మున్సిపల్ అధికారులు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మేడ్చల్ జిల్లా: కాప్రా మున్సిపల్ సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్ ఒకటవ వార్డులో చెన్నకేశవులు దేవాలయం పక్కన గల రోడ్డును ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టారు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నప్పటికీ రోడ్డులను కబ్జా చేసుకుంటూ అధికారుల కే సవాల్ విసురుతున్న కబ్జా రాయుడు. కాలనీవాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అవస్థలు పడుతున్న కాలనీవాసులు రోడ్డుని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న కబ్జారాయుడు పై త్వరలో హైడ్రాక్ ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు తెలిపారు.

# ఎన్నికల వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి.సిపిఐ

**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి.యం. బాల నరసింహ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.బాల్ నరసింహ డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వనపర్తి జిల్లా సమితి సమావేశం కామ్రేడ్ మోష అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.బాల నరసింహ మాట్లాడుతూ:- పాకిస్తాన్లో ఉన్నటువంటి ఉగ్రవాదులను అంతమొందిచే విధంగా కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వచర్యలను భారత కమ్యూనిస్టు పార్టీ స్వాగతిస్తుంది కానీ ఇరుదేశాల పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాల్సిన బాధ్యత ఇరు దేశాల ప్రభుత్వాలకు ఉందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత వేగంగా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని మండిపడ్డారు. మోడీ పాలనలో సామాన్య ప్రజలు జీవించలేని స్థితి నెలకొన్నదని ఆరోపించారు. చీటికిమాటికి పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ లాంటి నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్




ప్రభుత్వం గత కెసిఆర్ ప్రభుత్వం మాదిరిగా మాటలతో కాలం వెళ్లదీయకుండా ఆరు గ్యారంటీల హామీల అమలకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ భరత గడ్డపై ఆవిర్భవించి 100 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా గ్రామ గ్రామాల్లో సిపిఐ రాజీలేని పోరాటాలను, వీరోచిత త్యాగాల ఘట్టాలను పార్టీ శ్రేణులకు ప్రజలకు వివరిస్తూ గ్రామస్థాయి నుండి పార్టీ ప్రజాసంఘాల పెంపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయ రాములు, సిపిఐ జిల్లా నాయకులు జే.చంద్రయ్య,మోష, శ్రీహరి, అబ్రహం,సి.నరసింహ శెట్టి, జీ.రమేష్, గోపాలకృష్ణ, కురుమయ్య,రవీందర్, మాషప్ప, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్, మహేష్,బాలరాజ్,భరత్, ఏఐటీయూసీ రాష్ట్ర నేత పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గం లో 10 నుండి 11 ఇసుక ర్యాంపు అధికారుల అండదండలతో

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మే 8**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో 10 నుండి 11 వరకు ఇసుక ర్యాంపులు అధికార పార్టీ అండదండలతో అక్రమంగా ఏజన్సీ ఖనిజ సంపద ఇసుక తరలిస్తున్నారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టి అక్రమ తొలకాలను నిలిపివేయాలి. మైదాన ప్రాంతానికి చెందిన అశోక్ రెడ్డికి ఏజన్సీ ప్రాంతంలో ఇసుక సొసైటీ లపై రిజింగ్ కాంట్రాక్టర్ గా పెత్తనం ఏంటి.? దీని వెనుక ఉన్న కర్త, కర్మ, క్రియ ఎవరు తుడుందెబ్బ సుటి ప్రశ్న.?? 5 వ షెడ్యూల్ భూభాగంలో జరుగుతున్న అన్యాయంపై న్యాయస్థానాల్లో కేసులు వేస్తాం , ప్రజా ఉద్యమం తప్పదు. తుడుందెబ్బ, ఆదివాసీ ఆధ్వర్యంలో 15, మే,2025 న మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో ముందు ధర్నా, అనంతరం వినతిపత్రం అందజేయడం జరుగుతుంది. ఆల్లెం కోటి, తుడుందెబ్బ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్లెం కోటి మాట్లాడుతూ,.. టీ కొత్తగూడెం గోదావరి పరివాహక ప్రాంతం నుండి అశ్వపురం వరకు వివిధ ఇసుక ర్యాంపులు 10 నుండి 11 వరకు ప్రభుత్వం నుండి మంజూరు జరిగాయి, పట్టా భూముల పేరుతో కొన్ని సోసిటీల పేరుతో కొన్ని పట్టా భూముల పేరుతో 1953 అవతల లేనివి కూడా సృష్టించి అమాయక ప్రజలను అడ్డుపెట్టుకొని బినామీలను సృష్టించి అధికారులను మేనేజ్ చేస్తూ తప్పుడు డాక్యుమెంట్లతో ప్రభుత్వాన్ని నమ్మించి వివిధ శాఖల నుండి పర్మిషన్ లు తీసుకొచ్చి నడి గోదావరిలో వ్యవసాయ భూములు కానీ చోట కూడా భూమి యంత్రాలు ఫ్లోక్లెన్ లు పెట్టీ ఓబులపురం గనుల్లగా తవ్వుతూ ఏజన్సీ ప్రాంతం నుండి ఆదివాసీ సంపద దోచుకుపోతున్నారు. వాల్ట చట్టం, 1 ఆఫ్ 70 చట్టం , ఎన్విరాల్మెంట్ చట్టాలను ఉల్లంఘిస్తూ రాత్రి, పగలు తేడా లేకుండా పర్యావరణానికి ముప్పు తెస్తున్నారు. దాని మూలంగా భూగర్భ జలాలు ఇంకిపోతున్నయి అని పేర్కొన్నారు. అలాగే ఆదివాసీ సొసైటీ ల పేరుతో రెజింగ్ కాంట్రాక్టర్ ల పేరుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక మంత్రి పేరు చెప్పుతూ ఆడింది ఆటగా పాడింది పాటగా ఆదివాసీల సొమ్ము ఆదివాసీలకు దక్కకుండా ఆదివాసీలతో తియ్యాల్సిన ఇసుక భారీ యంత్రాలతో తీస్తూ నడి గోదావరిలోకి అటవీ గుట్టల్ని ధ్వంసం చేస్తూ ఆ యొక్క మట్టితో రోడ్డు వేస్తూ 1అఫ్ 70 చట్టం,



పీసా చట్టం కి తూట్లు పొడుస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పేరుకే ఆదివాసీ ఇసుక ర్యాంపులు పెత్తనం మొత్తం అధికార పార్టీ అండదండలతో మైదన ప్రాంత అగ్రవర్ణలదే ఈ యొక్క దందా పినపాక, మణుగూరు, అశ్వపురం మండలాల్లో జోరుగా సాగుతూ వారి యొక్క అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. ఈ యొక్క అక్రమ వ్యాపారంపై తక్షణమే ఐటీడీఏ పీవో, భద్రాచలం గారు , జిల్లా కలెక్టర్, టీ.ఎస్ ఎం.డి.సి , జిల్లా మైనింగ్ అధికారులు, స్థానిక అధికారులు వీటిపై విచారణ చేపట్టి ఏజన్సీ ప్రాంత వనరులు అనగా జల్, జంగిల్, జమీన్ లను కాపాడలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మైదాన ప్రాంత గిరిజనేతరులకు రిజింగ్ కాంట్రాక్టర్ లకు కేటాయించకుండా స్థానిక ఆదివాసీలకు ఉపాధి, ఉపయోగం కలిగేలా చట్టాలున్న వాటిని అమలు చెయ్యకపోవడం దారుణం అని అన్నారు. వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి వనరుల దోపిడీ అపకపోతే భారీ ఉద్యమం తప్పదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ నుండి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దబ్బకట్ల సుమన్ ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్, రాష్ట్ర అధ్యక్షులు తాటి మధు తుడుందెబ్బ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూకాశ్మీర్‌లో పాక్ ఆర్మీ కాల్పులు13 మంది మృతి

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8**

పాక్ ఆర్మీ కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూనే ఉంది. లైన్ ఆఫ్ కంట్రోల్ పొడవునా కాల్పులకు తెగబడుతూనే ఉంది. వరుసగా 14వ రోజు పాక్ ఆర్మీ కాల్పులు కొనసాగాయి. జమ్మూకాశ్మీర్లోని కుప్వారా, బారాముల్లా, యూరీ, అఖ్‌నూర్ ప్రాంతాల్లో జరిపిన కాల్పుల్లో మొత్తం 13 మంది చనిపోయారు. మృతుల్లో నలుగురు చిన్న పిల్లలు, ఒక సైనికుడు కూడా ఉన్నాడు. అయితే గత 13 రోజులుగా జరిగిన కాల్పుల కంటే.. 14వ రోజు జరిగిన కాల్పుల తీవ్రత అధికంగా ఉంది. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్ ఆర్మీ మరింత రెచ్చిపోయింది. మొన్నటి వరకు చిన్న చిన్న గన్నులతో దాడులకు పాల్పడేది. నిన్న రాత్రి చిన్న గన్నులతోపాటు పెద్ద పెద్ద తుపాకులతో కూడా కాల్పులకు తెగబడింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాతినుంచి పాక్ ఆర్మీ రెచ్చిపోతూనే ఉంది. భారత ఆర్మీ ఏమీ చేయకపోయినా.. పాక్ ఆర్మీ మాత్రం వరుసగా కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూనే ఉంది. సరిహద్దుల వెంబడి కాల్పులు జరుపుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు 40 మంది దాకా చనిపోయారు.

25 నిమిషాల్లో 70 మంది ఖతం

భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ మంగళవారం




అర్ధరాత్రి 1.05 నిమిషాలకు ప్రారంభం అయింది. మొత్తం 25 నిమిషాల్లో ఆపరేషన్ ముగిసింది. పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిగాయి. ఈ దాడుల్లో దాదాపు 70 మంది దాకా ఉగ్రవాదులు చనిపోయారు. మరో 60 మంది దాకా తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ ఆర్మీ టార్గెట్‌గా ఈ దాడులు జరగలేదని భారత రక్షణ శాఖ స్పష్టం చేసింది. తాము రెచ్చ గొట్టే చర్యలకు పాల్పడలేదని తెలిపింది..

# మృతి చెందిన కుటుంబాలను పారమర్శించి 50 కేజీ బియ్యం ఇచ్చిన డా జాడి రామరాజు నేత



ములుగు కన్నాయిగూడెం నివాస్ న్యూస్ మే 8 గురువారం రోజున కన్నాయిగూడెం మండలం ఐలపురం గ్రామానికి చెందిన పోశెట్టి సమ్మక్క మల్లెల మల్లక్క అనారోగ్య కారణంగా వారం క్రితం మృతి చెందిన కుటుంబాలను బీజేపీ భూతు అధ్యక్షులు కోడె సుధాకర్ ఆధ్వర్యం లో మృతి చెందిన కుటుంబాలను బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత పారామర్శించి 50కేజీ ల బియ్యం అందచేసినారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు కుమ్మరి సత్యం జిల్ కౌన్సల్ నెంబర్ గద్దల హరిబాబు మండల కార్యదర్శి ఆలం నాగేష్ కోడె సుధాకర్ పోశెట్టి వెంకటేష్ యలం సాగర్ లక్ష్మీనారాయణ అన్వేస్ రమాదేవి అరుణ సమ్మక్క మంజుల పగిడక్క నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వర్షం ముప్పు తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజులు (మే 8-10, 2025) తేలికపాటి నుంచి వర్షాలు పడ్డే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ద్రోణి.. ఛత్తీస్‌గఢ్, జారండ్ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది.. దీని వల్ల గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొన్ని జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో సహా ములుగు, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, వరంగల్ వంటి జిల్లాల్లో వర్షాలు పడవచ్చు. ఉష్ణోగ్రతలు 38-43 మధ్య ఉండవచ్చు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిడుగుపాటు సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందకుండా జాగ్రత్త వహించాలని అధికారులు సూచించారు.



## యువకుని వివాహానికి ఆర్థిక సాయం చేసిన యువనేత కుంజా సూర్య



మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 8

తేదీ : 08.05.2025 అనగా గురువారం రోజున మంగపేట మండలం లోని దోమేడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంభానికి చెందిన కొమరం భాను ప్రకాష్ తల్లి దంద్రులు అనివార్య కారణాల వల్ల స్వర్గస్తులవ్వగా యువకుని కి పెళ్లి నిచ్చయం కాగా అయన పరిస్థితి తెలిసిన తెలంగాణ రాష్ట్రమంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ %ఉ% ములుగు నియోజకవర్గ ఆశ కిరణం కుంజా సూర్య గారు పెళ్లి ఖర్చులకు గాని స్థానిక నాయకులచే 20,000 వేల రూపాయలు పంపించగా వాటిని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, గ్రామ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు. మహ్మద్ ఆశీ, కొమరం కన్నయ్య, గద్దల సాయి, మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం పున ప్రారంభం చేసిన ఎం.ఎల్.ఎ



మహబూబాద్ నివాస్ న్యూస్ మే 8

మహబూబాబాద్ మున్సిపల్ వరిధిలోని పురాతన చరిత్ర ఉన్న శ్రీరుక్మిణిసత్యభామసమేత, శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఎంఎల్ఏ డాక్టర్ భూక్యా మురళీ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ వారిచే సమావేశం జరిగింది ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ మాట్లాడుతూ. ఆలయ విమానగోపురం, సుదర్శనచక్రం భిన్నమైనందున పున:ప్రతిష్ట నిర్వాహణ కార్యక్రమాన్ని చేపట్టడానికి దేవాలయకమిటీసభ్యులు, భక్తులు నిర్ణయించారన్నారు. అందరి సలహాలు,సూచనలు తీసుకోని, ఈ కార్యక్రమాన్ని దైవకార్యక్రమంగా బావించి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. స్వస్తిశ్రీ చంద్రమానేనా శ్రీ విశ్వావసు నామ సం॥ఎర జ్యేష్ఠ శు॥ఎదశమి గురువారము రోజున ది:05.06.2025 ఉదయం 7:56 గంటలకు హస్త నక్షత్రయుక్త మిధున లగ్న పుష్కరాంశమున శిఖర చక్రప్రతిష్ఠ కుంభాభిషేకం చేపడతారని ప్రకటించారు.

## ఆపరేషన్ సిందూర్ పై సంచలన అప్ డేట్!



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే8

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి సుమారు 80 మందిని హతమార్చింది! ఈ సమయంలో తాజాగా జరిగిన అఖిలపక్ష భేటీలో రాజ్ నాథ్ సింగ్ ఈ ఆపరేషన్ గురించి సంచలన విషయాలు వెల్లడించారు. అవును. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే పనిలో భాగంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై తాజాగా జరిగిన అఖిలపక్ష భేటీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... ఈ ఆపరేషన్ లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అయితే.దీనికి సంబంధించి మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నామని.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఈ ఆపరేషన్ కు సంబంధించి పూర్తి వివరాలు ఇప్పుడు వెల్లడించలేమని అన్నారు. అయితే.. ఈ ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం తమకు లేదు కానీ.. పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం తగ్గేదేలేదని వెల్లడించారు. అయితే... పాకిస్థాన్ లోని లాహోర్ లో గురువారం వరుసగా పెద్ద పెద్ద పేలుళ్ల శబ్దాలు వినిపించాయని స్థానిక మీడియా నివేదించిన నేపథ్యంలో.. ఆ ఘటనపై మాత్రం రాజ్ నాథ్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఏది ఏమైనా... ఆపరేషన్ సిందూర్ లో సంభవించిన ఉగ్రవాదుల మరణాలపై ప్రభుత్వం అధికారిక స్పందించడం మాత్రం ఇదే తొలిసారి! ఇక అఖిలపక్ష సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు.. ఈ ఆపరేషన్ కొనసాగుతుందని రక్షణమంత్రి నాయకులకు తెలియజేశారని.. అయితే టెక్నికల్ గా బ్రీఫింగ్ ఇవ్వలేనని అన్నారు. అయితే.. ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అవ్వడంపై పార్టీలకు అతీతంగా నాయకులంతా ఏకగ్రీవంగా సాయుధ దళాలను అభినందించారని రిజిజు తెలిపారు. ఇదే సమయంలో... దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సవాల్ ను గుర్తించి.. ప్రతీ నాయకుడు బాధ్యతాయుతంగా, పరిణితితో తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారని రిజిజు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వానికి వారి పూర్తి మద్దతును ప్రకటించారని స్పష్టం చేశారు. ఇదే సమయంలో స్పందించిన కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జున్ ఖర్గే... సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి తెలియజేశామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉంటున్నాయని రాహుల్ గాంధీ తెలిపారు!

## సరిహద్దు పోస్టుల వద్ద పాక్ సైన్యం కాల్పులు

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8




న్యూఢిల్లీఇంత జరిగినా పాకిస్తాన్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల ఉల్లంఘన కొనసాగుతోంది. కుప్వారా, బారాముల్లా, ఉరి (అక్నూర్ )సరిహద్దు పోస్టుల వద్ద పాక్ సైన్యం కాల్పులకు దిగింది. చిన్న ఆయుధాలు, ఆర్టిలరీ గన్స్‌తో కాల్పులు జరిపింది. పాకిస్థాన్ కవ్వింపు చర్యలను భారత సైన్యం తిప్పికొట్టింది. కాగా పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో గట్టిగా బదులిచ్చింది. దీంతో కడుపుమంటతో రగిలిపోతున్న పాక్ ఆర్మీ సరిహద్దు ప్రాంతాల ప్రజలపై తమ ప్రతాపం చూపిస్తోంది. కుప్వారా జిల్లాలోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) వెంబడి పాకిస్తాన్ దళాలు బుధవారం అర్ధరాత్రి వరుసగా కాల్పులకు తెగబడ్డాయి. దీంతో సరిహద్దు గ్రామాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

బోర్డర్ ప్రాంతాలే లక్ష్యం...

ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి బోర్డర్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్న పాక్ సైన్యం.. గ్యాప్ లేకుండా కాల్పులకు తెగబడుతూనే ఉంది. బుధవారం అర్ధరాత్రి తర్వాత కర్నా సెక్టార్‌లోని పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ కాల్పులు జరిపిందని, షెల్లు, మోర్టార్లను ప్రయోగించిందని, విచక్షణారహితంగా కాల్పులు జరిపిందని అధికారులు తెలిపారు. పాకిస్తాన్ కాల్పులకు భారత సాయుధ దళాలు సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి.

ముష్కరుల కోసం వేట..

మరోవైపు జమ్మూకశ్మీర్‌లో ముష్కరుల కోసం వేట కొనసాగుతోంది. ఉగ్రవాదుల కోసం భద్రతా సిబ్బంది, పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ మేరకు అనుమానితుల నివాసాల్లో పోలీసులు ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. పహల్గాం దాడి అనంతరం ఇప్పటివరకు 100కు పైగా అనుమానిత ఉగ్రవాదులు, వారి అనుచరుల ఇళ్లల్లో తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఒక్కరోజే 30కి పైగా ప్రాంతాల్లో సోదాలు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అయితే సరిహద్దు కాల్పులకు సైన్యం వేగంగా స్పందించిందని, కుప్వారా రాజౌరి-పూంచ్ సెక్టార్లలోని పాకిస్తాన్ ఆర్మీ పోస్టులపై దాడి చేయగా గణనీయమైన నష్టం వాటిల్లిందని రక్షణ వర్గాలు తెలిపాయి. పాక్ దాడుల వల్ల స్థానిక నివాసితుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. కొందరు బంకర్లలో ఆశ్రయం పొందగా మరికొందరు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్టు పలు కథనాలు వెల్లడించాయి. ఈ కాల్పులు పూంచ్ సెక్టార్ కు మాత్రమే పరిమితమయ్యాయని ప్రాణ నష్టం సైతం అక్కడే ఎక్కువగా సంబంధించిందని తెలిపాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో విద్యాసంస్థలను ప్రభుత్వం మూసివేసింది.

## ములుగు జిల్లాలో గ్రావెల్ దొంగ తక్షణమే ఆపాలి అధ్యక్షుడు పూనం ప్రతాప్

నుగురు వెంకటాపురం నివాస్ న్యూస్ మే 8



అక్రమ గ్రావెల్ దందా ఆపాలి-గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పేసా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న అధికార యంత్రాంగం. ఇసుక క్వారీలో ఉపాధి కోల్పోతున్న స్థానిక ఆదివాసులు ఇసుక క్వారీలకు అక్రమ గ్రావెల్ తరలిస్తున్నారని. ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని,గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు.మండల పరిధిలోని ఆదివాసుల సమస్యల పట్ల ఆదివాసి గ్రామాల పర్యటనలో భాగంగా ఎదిర గ్రామంలో యువతతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పేసా చట్టాలని నీరుగారుస్తూ ,ప్రభుత్వ భుములలో ఉన్న మోర్రం ఇసుక ర్యాంపుకు అక్రమంగా భారీ వాహనాల ద్వారా తోలకలు జరుపుతూ,ఏజెన్సీ ప్రాంతంలో హక్కులు చట్టాలను అధికారులు కుని చేస్తున్నారని,వాటిని కాపడవాల్సిన స్థానిక తహశీల్దార్ గారు ఏమాత్రం స్పందించకుండా ఉండటం ఇది ఎంత వరకు సమంజసమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగానే గ్రావిల్ తవ్వకాలు జరపాలని డిమాండ్ చేశారు. అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల వైపే ఏకపక్షంగా వహిస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా నడుచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. పంచాయత్స్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్' (పెసా) నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలోని ఇసుక రీచ్‌లను గిరిజన సహకార సంఘాలకే కేటాయించాలని. ఇసుక ర్యాంపులలో బినామీ వ్యవస్థ రద్దుచేసి పూర్తిస్థాయిలో ఆదివాసులకి ఇసుక రీచ్‌ల కేటాయింపు పెసా నిబంధనలకు అనుగుణంగా జరగాలి అన్నారు.అధికార పార్టీ నేతలు, అధికారులు కలిసి ఇసుక రీచ్‌ల అస్తవ్యస్తం చేస్తూ ఆదివాసుల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ గ్రావెల్ దందా పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ గ్రావెల్ నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు చర్యలు తీసుకొని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాక తప్పదని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో చంటి,కృష్ణ ,సురేష్,పవన్,ప్రకాష్,అనిల్,తదితరులు ఉన్నారు.

## హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

భవిష్యత్ తరాలకు. స్వచ్ఛమైన, సుందరమైన హైదరాబాద్ ను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైడ్రా" కు తొలి పోలీస్ స్టేషన్ ను ప్రారంభించడం ఆనందంగా ఉంది హైడ్రాచేతిలో హైదరాబాద్ భద్రంగా ఉంటుంది. కబ్జాదారుల పాలిట "హైడ్రా" కఠినంగా వ్యవహరిస్తుంది. పేదల పాలిట మానవీయ కోణం. పెద్దల పాలిట కఠినంగా వ్యవహరించాల్సిందిగా హైడ్రా"కు సూచించా. పేదల ఆక్రమణల తొలగించాల్సి వస్తే వాళ్లకు ప్రత్యామ్నాయం కోసం ప్రభుత్వ దృష్టికి తేవాలన హైడ్రా" కు ఆదేశాలు ఇచ్చా.

## హైడ్రాపై రేవంత్ ఉద్దేశం మంచిది కానీ?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

దేశంలో మెట్రోపాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు దాపురించాయని, హైదరాబాద్ కు అలాంటి పరిస్థితి రావొద్దని హైడ్రాను తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం బుద్ధభవన్ లో హైడ్రా పోలీసు స్టేషన్ ను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇందులో హైడ్రాను తీసుకురావడానికి గల బలమైన కారణం ఏంటో వివరించమే లక్ష్యంగా ప్రసంగించారు. ముంబై, చెన్నై వంటి నగరాల్లో వరదలు వస్తే 2,3అంతస్తులు మునిగిపోయాయని, హైదరాబాద్ అలాంటి దారుణమైన పరిస్థితుల్లోకి వెళ్లవద్దనేది హైడ్రా ఉద్దేశమన్నారు. హైడ్రాపై అంటేనే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా దుష్ప్రచారం చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఈ విషయాన్ని ఎక్కువగా హైలెట్ చేసింది.అసలు హైడ్రా ప్రాముఖ్యత ఏంటో రేవంత్ మొదట్లో చెప్పినప్పటికీ దాని వలన ఎక్కువమంది పేదలు నిర్వాసితులు కావడంతో ప్రభుత్వ వాదన తేలిపోయింది. దీంతో హైడ్రా అంటేనే పేదల నివాసాలను ధ్వంసం చేసే వ్యవస్థ అని నగర ప్రజల మనస్సులో బలంగా నాటుకుపోయింది. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా హైడ్రాను రేవంత్ సర్కార్ కొనసాగిస్తోంది. మొదట్లో ఈ హైడ్రాపై తీవ్ర విమర్శలు రావడం, రేవంత్ పై వ్యతిరేకతకు హైడ్రాతోనే బీజం పడటంతో ఇది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుందనే వాదనలు వినిపించాయి. కానీ రేవంత్ మాత్రం తాము సదుద్దేశ్యంతోనే ఈ వ్యవస్థను తీసుకొచ్చామని, వెనక్కి తగ్గేది లేదని చెప్పుకొచ్చారు. గతంలో చెప్పినట్టుగానే తాజాగా హైడ్రాకు ప్రత్యేక పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రారంభించారు. వాహనాలను



కూడా కేటాయించారు. చేస్తున్న మంచి పనికి ఆలస్యంగానైనా గుర్తింపు ఉంటుందని రేవంత్ నమ్మకం. అందుకే హైడ్రాపై విమర్శలను ఆయన లెక్క చేయడం లేదు. ఏదీ ఏమైనా, హైడ్రా విషయంలో రేవంత్ కొంత కేరింగ్ తీసుకోవడం మంచిది. లేదంటే..హైదరాబాద్ లో వరదల నివారణ కోసం రేవంత్ చేస్తున్న యజ్ఞానికి అర్థమే ఉండదు సరికదా. మరిన్ని విమర్శలు ఎదురయ్యే అవకాశం ఉంది.

## ఆర్‌సిఎతో మారనున్న నగరం ముఖచిత్రం

నివాస్ న్యూస్ ప్రతినిధి రాజమహేంద్రవరం రివర్ సిటీస్ అలయెన్స్(ఆర్‌సిఎ) కార్యక్రమంతో రాజమహేంద్రవరం ముఖచిత్రమే మారిపోనుందని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. కమిషనర్ సూచనల మేరకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్‌ఐయుఎ) బృందం గురువారం నగరంలో పర్యటించింది. రివర్ సిటీస్ అలయెన్స్ అనేది నదీతీరంలో ఉన్న నగరాలను అభివృద్ధి చేసే ఓ బహత్తర కార్యక్రమమని కమిషనర్ తెలిపారు. దీనిని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా, ఎన్‌ఐయుఎ సంయుక్తంగా నిర్వహిస్తుందన్నారు. 2021 నవంబర్ 25న అప్పటి కేంద్ర జల శక్తి మంత్రి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంద న్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 146 నగరాలు సభ్యత్వ నగరాలుగా ఉన్నాయన్నారు.

## ములుగు జిల్లా మందు పాత్రలో మరణించిన వాళ్లకి నివాళులు అర్పించిన సీతక్క







వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 8

ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుళ్లలో మరణించిన ముగ్గురు పోలీసులకి వరంగల్ జిల్లా కేంద్రంలో వారి మృతదేహాలను సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన మరణించిన పోలీసుల కుటుంబాలను ఓదార్చిన మంత్రి సీతక్క

## డౌట్ వస్తే కాల్చి పారేయండి ఆర్మీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన కేంద్రం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8




ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్,పాకిస్తాన్ బార్డర్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దులోని భారత పౌరులను లక్ష్యంగా చేసుకుని పాక్ కాల్పులు జరుపుతోంది. మే 7న అర్థరాత్రి పాక్ జరిపిన కాల్పుల్లో 13 మంది పౌరులు చనిపోయారు. మే 8న అమృత్ సర్ ను టార్గెట్ చేసిన పాక్ .. మిసైల్ తో దాడి చేసేందుకు ప్రయత్నించింది. అమృత్ సర్ పరిసర ప్రాంతాల్లో మిసైల్ శకలాలు లభ్యమయ్యాయి. దీంతో కేంద్రం అలర్ట్ అయ్యింది. సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. అటు పాకిస్థాన్ బార్డర్ లోని రాజస్తాన్, పంజాబ్ బార్డర్ లను మూసివేశారు. రాజస్థాన్,పంజాబ్ లలో బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు.సరిహద్దులో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే కాల్చివేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది కేంద్రం. పాకిస్తాన్‌తో 1,037 కి.మీ సరిహద్దును పంచుకునే రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. సరిహద్దును పూర్తిగా మూసివేస్తున్నామని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి కాల్పులు జరపాలని ఆదేశాలు జారీ చేశామని అధికారులు తెలిపారు. జోధ్‌పూర్, కిషన్‌గఢ్ , బికనీర్ విమానాశ్రయాల నుంచి విమానాల రాకపోకలను మే 9 వరకు నిలిపివేశారు. సుఖోయ్-30 ఎంకెఐ జెట్‌లు గంగానగర్ నుంచి రాన్ ఆఫ్ కచ్ వరకు వైమానిక గస్తీ నిర్వహిస్తున్నాయి. బికనీర్, శ్రీ గంగానగర్, జైసల్మేర్ , బార్మర్ జిల్లాల్లోని పాఠశాలలు మూసివేయబడ్డాయి, పరీక్షలు వాయిదా వేయబడ్డాయి. పోలీసులు ,రైల్వే సిబ్బంది సెలవులు రద్దు చేశారు. పంజాబ్‌లో, అన్ని పోలీసు సిబ్బంది సెలవులను రద్దు చేశారు. బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేశారు.

# S-400 సుదర్శన్ చక్ర భారత్ ని రక్షించిన" S-400 సుదర్శన చక్ర" పాక్ క్షిపణి దాడి భగ్నం

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

S-400 సుదర్శన్ చక్ర "ఆపరేషన్ సింధూర్"తో పాకిస్తాన్ పెంపుడు ఉగ్రవాదుల్ని భారత్ నాశనం చేసింది. దీంతో రగిలిపోతున్న దాయాది భారతదేశంలోని 15 నగరాలపై డ్రోన్, క్షిపణి దాడులకు ప్రయత్నించి భంగపడింది. ముఖ్యంగా, సరిహద్దుల్లో ఉన్న అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తల, జలంధర్, లూధియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తరలాయ్, భుజ్‌లతో సహా అనేక సైనిక లక్ష్యాలపై దాడులకు యత్నించింది. ఈ దాడుల్ని భారత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకుంది. ముఖ్యంగా, రష్యా నుంచి కొనుగోలు చేసిన S-400 ట్రయంఫ్ మిస్సైల్ సిస్టమ్ భారత్‌కి సుదర్శన చక్రం వలే రక్షణ ఇచ్చింది. పాకిస్తాన్ నుంచి దూసుకువస్తున్న డ్రోన్లు, క్షిపణుల్ని అడ్డుకుని, గాలిలోనే ధ్వంసం చేసింది. పాక్ క్షిపణులను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ (UAS )గ్రిడ్ అండ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లు న్యూట్రలైజ్ చేసినట్లు భారత రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

S-400 సుదర్శన్ చక్ర అంటే ఏమిటి?

భారత్, రష్యా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ S-400కి "S-400 సుదర్శన చక్ర"గా నామకరణం చేసింది. ప్రస్తుత ప్రపంచంలో అత్యున్నతమైన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లో ఇది ముందు వరసలో ఉంది. యూఎస్ ఆంక్షలను ధిక్కరించి భారత్ రష్యా నుంచి ఈ వ్యవస్థని కొనుగోలు చేసింది. భారత్ ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ రష్యా నుంచి ఐదు స్క్వాడ్రన్లను కొనుగోలు చేశాయి. 2026 నాటికి మరో రెండు స్క్వాడ్రన్లు అందుబాటులోకి రానున్నాయి. ఐదు S-400 స్క్వాడ్రన్‌ల కోసం రూ. 35,000 కోట్ల ఒప్పందం 2018లో సంతకం చేయబడింది.

ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన దీర్ఘ శ్రేణి వాయు రక్షణ వ్యవస్థల్లో




ఇది ఒకటి. ఐఎఎఫ్ కమాండ్ అండ్ కంట్రోల్ నెట్వర్క్‌తో అనుసంధానించబడిన ప్రతీ S-400 స్క్వాడ్రన్‌లో రెండు బ్యాటరీలు ఉంటాయి. ఒక్కొక్కటి ఆరు లాంచర్లను, అధునాతనమైన రాడార్లను కలిగి ఉంటుంది. ఒక్కో బ్యాటరీలో 128 క్షిపణుల సపోర్ట్ ఉంటుంది.

S-400 సుదర్శన్ 400 కి.మీ వరకు శత్రువులు ప్రయోగించే వైమానిక ముప్పులను ముందే పసిగట్టి, కౌంటర్ ఎటాక్ చేస్తుంది. ఇది స్టెల్త్ ఎయిర్ క్రాఫ్ట్, ఫైటర్ జెట్స్, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల్ని ట్రాక్ చేసి, మార్గం మధ్యలోనే కొట్టేస్తుంది. తాజాగా, పాకిస్తాన్ దాడిని S-400 వ్యవస్థ తిప్పికొట్టి తన సత్తాను మరోసారి నిరూపించుకుంది.

# ఆపరేషన్ సిందూర్‌లో జైషే ఉగ్రవాది, మసూద్ అజర్ సోదరుడు, అబ్దుల్ రవూఫ్ అజర్ హతం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8నిన్న పాకిస్తాన్ లోని బహవల్పూర్‌లో జైషే కార్యాలయంపై భారత్ దాడి చేసిన విషయం తెలిసిందే.. ఈ దాడిలో పది మంది మసూద్ కుటుంబ సభ్యులు మృతి ఈ దాడిలోనే తీవ్రంగా గాయపడిన అబ్దుల్ ఇవాళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి 1999 లో IC- 814 ఫ్లైట్ హైజాక్ లో అబ్దుల్ రవూఫ్ అజర్ కీలక పాత్ర పోషించాడు.

# రూ.5 లక్షలు కట్టాలని కె ఏ పాల్ కు హైకోర్టు సూచన



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 8

పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు విషయంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఏ పాల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన పిల్ ను హైకోర్టు నిన్న విచారించింది. ఆ కేసును సిబిఐ. తో విచారణ జరిపించాలని పిల్ లో పాల్ కోరారు. ఆ వ్యాజ్యాన్ని ఆయన సదుద్దేశంతోనే దాఖలు చేశారన్న రుజువు కోసం కోర్టు రిజిస్ట్రీ వద్ద రూ. 5లక్షలు కట్టాలని సూచించింది. ఆ సొమ్ము చెల్లించిన తర్వాతే విచారణ ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

# ఆపరేషన్ సింధూర్ ముగియలేదు, నెక్స్ ఇక తేల్చి చెప్పిన రాజ్ నాథ్

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

కేంద్రం ఆపరేషన్ సింధూర్ పైన స్పష్టత ఇచ్చింది. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని తేల్చి చెప్పింది. ఆపరేషన్ సింధూర్ గురించి అఖిలపక్ష నేతలకు కేంద్రం వివరించింది. ఈ ఆపరేషన్ గురించి ప్రపంచ దేశాల నుంచి వచ్చిన మద్దతును కేంద్రం అఖిల పక్ష నేతలతో పంచు కుంది. ఆపరేసన్ సింధూర్ లో 100 మంది ఉగ్రవాదులు మరణించినట్లు ప్రకటించింది. సరిహద్దుల్లో పరిస్థితులు మారుతున్నాయని.. పాకిస్తాన్ స్పందనకు అనుగుణంగా కఠినంగా స్పందించేందుకు సర్వం సిద్దంగా ఉన్నామని కేంద్రం స్పష్టం చేసింది. ఆపరేషన్ సింధూర్ గురించి అఖిల పక్ష నేతలకు కేంద్రం వివరించింది. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని వెల్లడించింది. అయితే, ఆపరేషన్ పూర్తి కాకుండా భవిష్యత్ కార్యాచరణ వెల్లడించలేమని పేర్కొంది. పాక్ తో పాటుగా పీఓకేలో జరిగిన దాడుల గురించి రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వివరించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య, తదుపరి పరిణామా లు, దేశ భద్రతా చర్యలను ప్రతిపక్షాలకు వివరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి చర్యలకైనా సిద్ధం అని స్పష్టంచేశారు. దేశం మొత్తం కలిసి కట్టుగా ఉందనే విధంగా నాయకులంతా మద్దతుగా నిలిచారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న సైన్యాన్ని అభినందించారు.,భద్రతకు సంబంధించి ప్రభుత్వం చెప్పింది తాము విన్నామని



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. దేశభద్రతకు సంబంధించి కొన్ని విషయాలు వెల్లడించలేమని రక్షణ మంత్రి తెలిపారని అన్నారు. ఆ విషయాన్ని తాము గౌరవించామని ఖర్గే వెల్లడించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మేము ప్రభుత్వం వెంట ఉన్నామని చెప్పామని.. తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే భర్త, వైసీపీ నేత హత్య కేసులో సంచలన తీర్పు.. 11 మందికి యావజ్జీవ కారాగారశిక్ష

కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ మే 8 వైసీపీ నేత పత్తికొండ మాజీ ఇన్‌ఛార్జ్ చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మొత్తం 16 మంది నిందితుల్లో 11 మంది నిందితులకు యావజ్జీవ శిక్ష విధించింది. ఐదుగురిని నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం.. గురువారం 11 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కర్నూలు జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు. మరోవైపు కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు..



# కుక్కలు - పిక్కలు పీకుతున్నారు

నివాస్ న్యూస్ ప్రతినిధి తర్లుపాడు : తర్లుపాడు మండలంలో కుక్కలు ప్రజలను బెంబేలెత్తిస్తు న్నాయి. ఏ వీధిలో చూసినా గుంపులు గుంపులుగా సంచరి స్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు, స్వేచ్ఛగా వీధుల్లో ఆడుకోలేని పరిస్థితి నెలకొంది. తర్లుపాడులో 6వ తేదీ మంగళవారం ఒక్కరోజే ఇద్దరు చిన్న పిల్లలు, ఇద్దరు యువకులు కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. కుక్కలు బెడదతో పిల్లలను బయటకు పంపేందుకు పెద్దలు జంకుతున్నారు. చీకటి పడితే కర్రలతో బయట తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక రహదారులపై గుంపులు గుంపులుగా తిరుగుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిని వెంబడిం చడంతో, వేగం పెంచి ప్రమాదానికి గురైన సంఘటనలు అధికంగా ఉన్నాయి. తర్లుపాడులో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తు న్నాయి. తరచూ చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయి. మండల కేంద్రంతో పాటు పక్కనే ఉన్న బొడిచర్ల, మీర్జాపేట, గొల్లపల్లి, తుమ్మలచెరువు గ్రామాలలో వీటి బెడద ఎక్కువగా ఉంది.

# రైతుల కష్టాలు ఏర్పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం





సంగారెడ్డి జిల్లా మే 08,నివాస్ న్యూస్ ప్రతినిధి:

నారాయణఖేడ్ నియోజకవర్గంలో తక్షణమే జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రైతులు తమ పండించిన జొన్నలను సరైన ధరలకు అమ్మలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లేకపోవడం, మార్కెట్‌లో ధరలు పడిపోవడం వల్ల రైతులు మద్దతు ధర కంటే తక్కువ

ధరలకే అమ్మే పరిస్థితి ఏర్పడింది," అని తెలిపారు.రైతుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వము స్పందించాలని, కనీస మద్దతు ధరకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భారత్‌పై మరోసారి దాడికి తెగబడ్డ పాక్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

పాక్ దాడులను తిప్పికొట్టిన భారత్ బలగాలు పాక్ క్షిపణులను కూల్చివేసిన భారత్ లాహోర్‌లో ఎయిర్ డిఫెన్స్ యూనిట్లతో పాక్ దాడి పాక్ మిస్సైల్స్‌ను గగనతలంలోనే పేల్చేసిన భారత్ జమ్ము, పంజాబ్, రాజస్థాన్ లక్ష్యంగా పాక్ దాడులు భారత్‌లోని 15 సైనిక పోస్టులపై పాక్ దాడులు పంజాబ్ వ్యవసాయ భూముల్లో పాక్ బాంబుల శకలాలు భారత సైనిక స్థావరాలపై దాడి చేస్తే.. ప్రతిదాడులు తప్పవని పాక్‌కు హెచ్చరిక ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండిలోని.. పాక్ సైనిక స్థావరాలే లక్ష్యంగా భారత్ దాడులు S-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌తో.. పాక్ మిస్సైల్స్‌ను నిర్వీర్యం చేసిన



భారత్ చైనా నుంచి పాక్ తెచ్చుకున్న.. HQ9 క్షిపణి రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసిన భారత్...

# లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసం చేసిన భారత్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

భారత్‌లోని 15 మిలటరీ స్థావరాలపై పాకిస్థాన్ దాడులు చేసేందుకు యత్నం లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ యూనిట్లతో పాక్ దాడి పాక్ దాడులను తిప్పికొట్టిన భారత్ బలగాలు.. పాక్ మిస్సైల్స్‌ను గగనతలంలోనే పేల్చేసిన భారత్ జమ్మూ, శ్రీనగర్, అమృత్‌సర్, పఠాన్ కోట్, బఠిండా, లుథియానా, జలంధర్, చండీగఢ్, అవంతిపుర, భుజ్, ఫలోడి పాటు పలు నగరాలపై దాడులకు యత్నించిన పాక్ చైనాకు చెందిన బి.వి.ఆర్ మిస్సైల్స్‌తో దాడులు చేసేందుకు యత్నించగా.. వాటిని సమర్థంగా అడ్డుకున్న భారత్‌లోని S400



ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ.

# తీరు మార్చుకోని లేడీ పోలీస్ ఆఫీసర్ స్వర్ణలత సబ్ రిజిస్ట్రార్ చక్రపాణిని బెదిరించిన నకిలీ ఏసీబీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ కేసులో ఆసక్తికర మలుపు

## ప్రస్తుతం స్వర్ణలత బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

విశాఖపట్నం నివాస్ న్యూస్ మే 8

మధురవాడ గతంలో నోట్ల మార్పిడి కేసులో అరెస్టై రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన రిజర్వ్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ స్వర్ణలత పేరు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. విశాఖపట్నం మధురవాడ సబ్ రిజిస్ట్రార్ చక్రపాణిని బెదిరించిన కేసులోనూ స్వర్ణలత పాత్ర ఉన్నట్లు తేల్చారు పోలీసులు. నకిలీ ఏసీబీ ఇన్స్‌పెక్టర్ సుధాకర్‌ను అడ్డుపెట్టుకుని డబ్బు కోసం సబ్ రిజిస్ట్రార్‌ని బెదిరించినట్లు తేల్చారు. సుధాకర్ కాల్ లిస్ట్ ద్వారా స్వర్ణలత బండారాన్ని బయటపెట్టారు. గతంలో 2000 రూపాయల నోట్ల మార్పిడి కేసులో అరెస్టయ్యారు స్వర్ణలత. సినిమాల్లో నటించాలన్న పిచ్చితో డబ్బులు కూడగట్టేందుకు దొంగ పోలీస్ అవతారమెత్తారు. నటనలో శిక్షణ తీసుకోవడమే కాదు డ్యాన్సులు నేర్చుకున్నారు. అంతేకాదు ఏపీ 31పేరుతో ఓ సినిమా పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఆమె డ్యాన్స్ వీడియోలు, సినిమా పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ తర్వాత నకిలీ దందా వ్యవహారం




బయటపడటం.. అరెస్టవ్వడంతో కొన్నాళ్లు సైలెంట్ ఉన్నా స్వర్ణలత.. మళ్లీ దందాలకు పాల్పడుతున్నట్లు తేల్చారు పోలీసులు. ఆమెకి ఇంకా సినిమా పిచ్చి పోలేదని చెబుతున్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలత కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. బాపట్ల సహా చుట్టు పక్క ప్రాంతాల్లో స్వర్ణలత కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

# సమస్యల విషయంలో మేము గిరి తీసుకోలేదు హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

హైదరాబాద్ ముంపు బాధితుల సమస్యలను హైడ్రా వెంటనే పరిష్కరిస్తోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రజలు ఏ విభాగాన్ని సంప్రదించాలో తెలియని సమస్యల్ని హైడ్రా పరిష్కరిస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైడ్రా కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ బుద్ధ భవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌తో పాటు హైడ్రాకు సమకూర్చిన వాహనాలు, యంత్రాలను సైతం ప్రారంభించారు.హొ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ.. "ఫలానా సమస్య మా పరిధిలోకి రాదు అని మేం గిరిగీసుకోలేదు. ఏ శాఖకు చెందిన విధి అయినా.. ముందుగా ఆ పనిని మేం పూర్తి చేస్తున్నాం. హైడ్రా వల్ల చెరువులు, నాలాల కబ్జాలు తగ్గిపోతున్నాయి" అని పేర్కొంటూ హైడ్రా చేస్తున్న పలు కార్యక్రమాలను రంగనాథ్ వివరించారు.

# ధృవపత్రాల మంజూరులో జాప్యం తగదు

నివాస్ న్యూస్ ప్రతినిధి యర్రగొండపాలెం : విద్యార్థులకు సంబంధించిన ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల్లో జాప్యం చేస్తే సహించేది లేదని తహశీల్దార్ డి మంజునాథరెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చ జరగగా ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీపై తీవ్రంగా స్పందించారు. అర్జీదారులు తమ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. అన్ని ధ్రువీకరణ పత్రాలను వేగంగా, సమయానుకూలంగా క్లియర్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఏ విధంగానైనా ఇబ్బందులు పడకూడదనే దృష్టితో పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి చంద్రశేఖర్, విఆర్వోలు నాసర్‌వలి, డేవిడ్, ఖాదర్‌వలి, బాల యోగేశ్వరరావు, ఓబయ్య, బాషా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సవాల్ చేస్తే చావుదెబ్బే..!!
# దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీరాజ్‌నాథ్ సింగ్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

సవాల్ చేయడాలు, కుతంత్రాలు చేస్తూ కపటనాటకాలాడితే చావుదెబ్బ తీస్తామంటూ పాకిస్థాన్ ను హెచ్చరించారు భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్. దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ అని చెప్పిన రాజ్‌నాథ్ “మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు. ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు. దాడులకు ప్రతి దాడులు తప్పవు. దేశ సమగ్రత, భద్రతే మాకు ముఖ్యం. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నాం.” అని రాజ్ నాథ్ సింగ్ పాకిస్థాన్ కు తేల్చి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందన్న ఆయన.. భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సింధూర్ ఇవాళ(గురువారం) కూడా కొనసాగుతోందని రాజ్ నాథ్ సింగ్ ప్రకటించారు. భారతదేశ సంరక్షణ అన్నింటికంటే ముఖ్యమని ఆయన అన్నారు. పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు చేసిన భారత సాయుధ దళాలను రాజ్ నాథ్ మరోసారి ప్రశంసించారు. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ




చాలా ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. రక్షణ రంగ ఉత్పత్తి, సాధికారతపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రక్షణ రంగంలో సార్వభౌమాధికారం ఉండాలని ప్రధాని మోదీ చెప్పేది ఇందుకేనని రాజ్ నాథ్ వెల్లడించారు..

# లంచం తీసుకుంటు ఏసీబీ కి దొరికిన లైన్‌మెన్

హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 08

హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లోని టి.జి.ఎస్.పి డి.సి.ఎల్– సెక్షన్‌లోని లైన్‌మెన్ వి.శివ మల్లేష్, కమర్షియల్ విద్యుత్ కనెక్షన్ అందించడానికి అధికారిక అనుకూలంగా వ్యవహరించడానికి మరియు ఫిర్యాదుదారుడి పాత విద్యుత్ మీటర్‌లో గుర్తించిన అవకతవకలకు సంబంధించి ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఉండటానికి పి. సంతోష్ అనే ప్రైవేట్ వ్యక్తి ద్వారా ఫిర్యాదుదారుడి నుండి రూ.50,000/– లంచం డిమాండ్ చేసి రూ.30,000/– తీసుకుంటున్నందుకు తెలంగాణ ACB అధికారుల చేతికి చిక్కారు.



# ఆపరేషన్ సిందూర్ వైరల్‌గా మాజీ ఆర్మీ చీఫ్ పోస్ట్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8 నా భర్తను చంపేశారు. నేను బతికి లాభం లేదు. నన్ను కూడా చంపేయండి'.. తన భర్తను చంపిన ఉగ్రవాదులను ఓ భార్య వేడుకుంది. ఆ ఉగ్రమూకలు గట్టిగా నవ్వుతూ ‘ మేము మిమ్మల్ని చంపం.. పోయి మీ మోదీకి ఈ విషయం చెప్పండి’ అని అన్నారు. నరిగ్గా 13 రోజుల తర్వాత ఉగ్రవాదులకు, వారికి సపోర్టు చేస్తున్న వారికి ప్రధాని నరేంద్ర మోదీ ఊహించని సమాధానం చెప్పారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో .. నిన్న 9 ఉగ్రస్థావరాలపై మిస్సైల్ దాడులు జరిగాయి. తక్కువ టైంలో.. ఇంత పెద్ద స్థాయిలో రిటర్న్ గిఫ్ట్ వస్తుందని పాక్ అస్సలు ఊహించలేదు. పదుల సంఖ్యలో టెర్రరిస్టులు చనిపోయారు. ఈ విషయాన్ని పాక్ ఆర్మీ చీఫ్ స్వయంగా వెల్లడించాడు. ఆపరేషన్ సిందూర్‌పై దేశ వ్యాప్తంగా ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మాజీ భారత ఆర్మీ చీఫ్ మనోజ్ నవరానే కూడా ‘ ఆపరేషన్




సిందూర్’పై స్పందించారు. బుధవారం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తన ట్విటర్ ఖాతాలో వరుస పోస్టులు పెట్టారు. నిన్న ఉదయం పది గంటల ప్రాంతంలో ‘ సినిమా ఇంకా అయిపోలేదు’ అంటూ క్రిప్టిక్ పోస్టు పెట్టారు. నిన్న రాత్రి 7 గంటల సమయంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన కార్టూన్ ‘ ఐ టోల్డ్ మోదీ’ని షేర్ చేశారు. ‘ సూటిగా సుత్తి లేకుండా.. ఐదు పదాల్లో మొత్తం స్టోరీ ఇదే’ అని రాసుకొచ్చారు. ఆయన పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మాజీ ఆర్మీ చీఫ్ పెట్టిన ‘ సినిమా ఇంకా అయిపోలేదు’ అన్న క్రిప్టిక్ పోస్టు చర్చనీయాంశంగా మారింది. తర్వాత ఏం జరగబోతోందా అని అందరూ ఆసక్తిగా ఎదరు చూస్తున్నారు..

# నీట్ - UG -2025 రాసిన విద్యార్థుల కోసం.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 8

మొత్తం మన దేశంలో ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్య –731మొత్తం ఎం.బి.బి ఎస్. సీట్ల సంఖ్య 1,12,112. రాష్ట్రాల వారిగా ఎన్ని సీట్సు ఉన్నాయో తెలుసుకోవడం కోసం మ్యాప్ చూడండి

# రూ.2.75 లక్షల విలువ గల గంజాయి పట్టివేత



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట: నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్న ఏడుగురు మగ వ్యక్తులను,మూడు మోటారు సైకిళ్ల ను అశ్వారావుపేట పోలీస్ లు గురువారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సీఐ పి.నాగరాజు తెలిపిన వివరాలు. ఊట్లపల్లి వైపు నుండి అశ్వారావుపేట వైపుకి వస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా అశ్వారావుపేట పోలీసులు అశ్వారావుపేట %–% బూర్గంపాడు రోడ్డులోని హెచ్.పి పెట్రోలు బంకు వద్ద పట్టుకుని విచారించడమైనది.వీరి వద్ద నుండి 5.5 కేజీల గంజాయి,06 సెల్ ఫోన్,03 మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. నిషేదిత గంజాయి తో పట్టుబడిన ముద్దాయిలు అశ్వారావుపేట కు చెందిన వ్యాపారులు షేక్ ఫిరోజ్ ఖాన్,గండికోట ప్రభు కుమార్,పసుపులేటి.గోపీచంద్ (శ్రీను) వినియోగదారులు అయిన జంగారెడ్డిగూడెం మండలం వేగ వరం కు చెందిన పుట్టా జగదీష్,శావల్యాపురం మండలం,ఇర్లపాడు కు చెందిన ఆవుల.సుధీర్ రెడ్డి,ఉప్పులూరు,కంకిపాడు మండలం కు చెందిన తిరువీధుల కార్తీక్,హైదరాబాద్,చంపాపేట్ కు చెందిన బుల్లా సంజయ్,పెనుమూలి,దుగ్గిరాల మండలం వ్యాపారి,వీరితో పాటు పరారీలో ఉన్న గంజాయి వ్యాపారి అయిన రాము(సప్లయర్)మరియు కొంత మంది(వినియోగదారులు) ఉన్నారని తెలిసింది

# అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో ‘పాప్ కార్న్’ అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. ‘భీమ్లా నాయక్’తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు ‘బింబిసార’తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం ‘బింబిసార’లోనే వచ్చినా.. ‘భీమ్లా నాయక్’ మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో ‘సార్’ మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

# ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్లై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పిరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప–2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తానని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

## ‘ఛావా’ కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా ‘ఎక్స్’లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా ‘ఎక్స్’లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు ‘ఛావా’ సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్ట్‌లలో ఒకదానిలో ‘‘ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ – నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి’’ అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో ‘‘కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ’’ అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్ట్‌లకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు

నివాస్ న్యూస్ సినిమా

# మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు.సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.